218) నాట

ప॥ అందరిలోన నెక్కుడు హనుమంతుడు । కందువ మతంగగిరికాడిహనుమంతుడు ॥

చ॥ కనకకుండలాలతో కౌపీనముతోడ । జనియించినాడు యీహనుమంతుడు ।
ఘనప్రతాపముతోడ కఠినహస్తాలతోడ । పెనుతోక యెత్తినాడు పెద్దహనుమంతుడు ॥

చ॥ తివిరి జలధిదాటి దీపించి లంకయెల్లా । అవలయివల సేసె హనుమంతుడు ।
వివరించి సీతకు విశ్వరూపము చూపగా । ధృవమండలము మోచె దొడ్డహనుమంతుడు ॥

చ॥ తిరమైనమహిమతో దివ్యతేజముతోడ । అరసి దాసుల గాచీ హనుమంతుడు ।
పరగ శ్రీవేంకటేశుబంటై సేవింపుచు । వరములిచ్చీ బొడవాటిహనుమంతుడు ॥